# ఆంధ్రకవులచరిత్రము.

## మూడవభాగము_ఆధునికకవులు.

### హరిభట్టు.

ఈకవి మత్స్యపురాణమును వరాహపురాణమును తెనిఁగించెను. ఇతని నివాసస్థానము కంబముమెట్టు; ఇది బెజవాడ కాఱామడలదూరములో నున్నది. ఇతఁడు తన వరాహపురాణమునందు కంబముమెట్టుగ్రామము నీప్రకారముగా వర్ణించియున్నాఁడు:-

సీ. వరుణదిగ్వీధి నేపురిగమునఁ బ్రవహించెఁ బావనసలిలసంపన్న మన్న
దీపించె నేపురి గోపికామానసాస్పదవర్తి చెన్నగోపాలమూర్తి
భాసిల్లె నేవీటఁ బ్రహ్లాదభక్తివిశ్రాణి కొండనృసింహశార్ఙ్గపాణి
యేపట్టణంబునఁ జూపట్టె హితపద్మహేళి పీకేశబాలేందుమౌళి
చతురచతురంగబలరత్నసౌధయూధ । సాలగోపురతోరణసకలవర్ణ
పౌరవారాంగనాజనప్రముఖవస్తు । మేదురం బట్టికంబముమెట్టపురము.

కవి వైదికబ్రాహ్మణుఁడు; భారద్వాజసగోత్రుఁడు; రామపండితుని పుత్రుఁడు. ఇతఁడు మొదట వరాహపురాణమును కోటిపాక యెఱ్ఱనామాత్యున కంకితము చేసెను.

మ. ఘనతేజంబుఁ గోటిపాక యెఱ్ఱనికిఁ గేశౌర్యగాంభీర్యస
త్త్వశుభోక్తి ధనస్థయోన్నతి యశస్త్యాగక్రియాశాంతులన్
సవితల్ సాత్యకి సింధు సీరి సురశాస్తల్ నూతు సేనాని సైం
ధవదర్భదను సోము సౌమ్యుఁడుచు సంతానంబు సస్యాధిపుల్.

ఇత్యాది పద్యములచేత గుణక్రమమునఁ గవి కృతినాయకుని నెంతగా నభివర్ణించినను,

క. శ్రీమహితస్తంభాచల । నామసముద్దామపట్టణస్థలగణకి
గ్రామణికి బంధుహితకర । ఘామణికిఁ గవీంద్రపంకజనభోమణికిన్.

అను షష్ఠ్యంతపద్యమువలన నతఁడాయూరికి కరణ మయినట్టు స్పష్టపడుచున్నది.
ఇట్టి నాయకగ్రామణి నన్నుఁ బిలిపించి

నెఱిచిన కర్మకాండమునఁ హింస యు జ్ఞానమునందుఁ గర్మమున్
వదలక పల్కుచుందురు ప్రవాహములన్ విపరీతవృత్తులై. — ఆ. ౧.

చ. తిరిగిరి కాననంబు లతిశ్రమఁ జలిఁ బడ తద్వనంబులన్
దొరకవు కందమూలములు తో మునజానుయాజ్ఞఁ గాక యి
ప్పురమున నన్నపూర్ణ ప్రపూర్ణులై విహరింపుచుండఁగాఁ
గలవె పనే తదన్నములు కాలమున న్మనమందిరంబులన్. — ఆ. ౨.

ఉ. విప్రులు నీచకర్మపరులై జపవారికి మంత్రతంత్రముల్
తప్పినఁ బ్రత్యవాయములు తాఱొకనివచ్చునెకాని దానిశే
దప్పరమేశుఁ బొందఁదునుపబ్బియత్నము నేనిట నీకు వేడుకం
జెప్పెద గుప్తమార్గమునఁ జేయుడు తత్క్రియ భూసురోత్తమా — ఆ. ౩.

మ. రమణీబంధుజనాప్తుల న్విడిచి తద్రాజ్యంబు వర్జించి దు
ర్దమకామాదులఁ జెదరీక హృదయస్థైర్యంబున న్నించి నీ
వమితోద్యద్గుణకీర్తనామృతముచే నాహ్లాదయుక్తుండవై
విమలాంతఃకరణుండ వైవరిసు నే వీక్షించితిం బుణ్యకా. — ఆ. ౪.

మ. హరి సంగీతవినోదలోలుఁ డపవా నత్యంతశీఘ్రంబునన్
వరగానంబుల నాత్మసద్గుణకథావర్ణంబులై నట్టిగీ
తరసంబుల్ రసనం జనింగొనుమన్ శ్రేణి కీర్తాగ్రముల్
పరిపూర్ణంబులుగా నొసంగుము దయాపాత్రుండవై వేనకన్ — ఆ. ౫.

## ఒబ్బిపూడి - పెద్దయ్య

ఈకవి వాయుపురాణమును తెనిఁగించి, పురుషోత్తమపట్టణ నివాసుఁ డయిన దాసరి చిన్నగంగయ్య యను కమ్మచౌదరి కంకితము చేసెను. పురుషోత్తమపట్టణము కొండపల్లెకుఁ బ్రాగ్భాగమున నున్నట్టు, దానిని వీరపురుషోత్తమగజపతి తనపేరఁ గట్టించినట్టును గవి చెప్పియున్నాఁడు. వీరపురుషోత్తమగజపతి కొండవీటి కధిపతిగా నుండి క్రీస్తుశకము ౧౪౬౧ వ సంవత్సరము మొదలుకొని ౧౪౯౬ వ సంవత్సరము వఱకును రాజ్యపాలనము చేసెను. ఈతని తరువాత రాజ్యమునకు వచ్చిన యితని కుమారుఁ డైనవీరభద్రగజపతిని ౧౫౧౫ వ సంవత్సరమునందు కృష్ణదేవరాయలు జయించి కొండవీటిని స్వాధీనము చేసికొనెను. దీనిబట్టి వాయుపురాణము కృష్ణదేవరాయనికాలమునకు ననంతరముననే రచియింపఁబడినట్టు తెలిసినదికాని యెప్పుడు చేయఁ

## రాజవాహనవిజయము.

శా. ఘాటీఘోటఖురాగ్రనిర్దళితగోత్రాధూళికాగంధమూ
ర్ఛాటోపాతిపరిస్ఫురత్కరినసర్వాశావధూటీకుచా
ఘాటీచాపలదరాగశాటితసమాఖ్యావిక్రమప్రక్రమా
త్యాటీకాహితరాజహంసుఁ డగు నాహా రాజహంసుం డిలన్.—అ. ౧.

ఉ. మీసపు మొక్కనిక్కనడు మిక్కిలితొల్కెడువాన కుంతలా
శీకరపాలపాలమణిలీలలఁ గ్రొన్ననుసాన విభ్రమ
శ్రీ సరసీరుహంబు మదసింధురసప్రసవంబు సూనబా
ణాసనపక్షఫలం బలరు యౌవన మబ్బెఁ గుమారమౌళికిన్.—అ. ౨.

శా. ప్రావృణ్ణోట యొకూరఁ జేరి గళితంపుంజందురాతిన్నెలం
బూవుందేనియ సోనవానఁ జొత్తుకు లొప్పైచు గొజ్జంగిపూ
పైవాటు ల్గలవాసనం బెగరిమల్ పన్నీటియన్నీటి జల్
త్రోవం గట్టినపచ్చమెట్టికలపైఁ గోడ్తోడఁ గ్రీడింపఁగన్.—అ. ౩.

ఉ. తాలిమిమాలి తూలి చెలి దగ్గఱఁ దప్పడె వచ్చుతెమ్మెపూ
వాలికతూపు క్రొంజెమటవానకుఁ గారణ మైన నిద్దపుం
గోలమెఱుంగు యౌవనచకోరహితాగతరశ్మియోరయో
లోలమృగాక్షి నాపయిఁ దలుక్కఁ జాంద్రమూర్తి బాపురే.—అ. ౪.

మ. కటకంబు ల్గలయుత్కటప్రపటుటంక ఘంటాపథప్రస్ఫుట
త్కటకంబు ల్గొనుకుంగఁ జక్కఁజన వాద్యధ్వానశక్తిన్ మహా
కటకంబుల్ ప్రతివాద మీన పథనోత్కంఠన్ దిశాభూమిభృ
త్కటకంబు ల్గన రాజు చేఁ గనియె దమ్మం జిరాళిందమున్.—అ. ౫.

## పాంచాలీపరిణయము.

ఉ. ఏయఁగ గ్రోరమార్గణము లివ్వలి కవ్వలి కగ్రి దూఱఁగా
ప్రేయుధరాస్థలిన్ సడిచినంటనె గాంగఝరంబు లేవఁగాఁ
జేయుచు నగ్గుమేఁచములు చెట్టుచు జట్టున గొట్టి బిట్టుగా
నాయనలాయనప్రభవుఁ డాయన యౌవతగర్వసంపదన్.—అ. ౧.

చ. ఎంతటివన్నెఁ దెచ్చె గుణియేపి యిచెందు ద్విజన్మజాతికిన్
వింత యటంచు రాజుల గణింపక తిట్టుచు గేలి గొట్టుచున్
గంతులు వైచుచుం దలకుఁ గట్టించెం రెగవైచి పట్టుచున్
గొంతులు రాచుఁ గోయనుచుఁ గూఁతలు పెట్టిరి గ్రామ్యభూసురుల్.—అ. ౨.

ఉ. సుందరిఁ గాంచె దిగ్గమణిముఖ్యుఁడు హారుణవేషభాషణున్
సుందరకంధరాకనకమంచెమధ్యవితర్ద్యముం దపో
రుందరసీలకందరధుకంధరసింధురవైరిపీఠవా
సేందుకళాకలాపు హృదయేశ్వరుఁ దోడుత నెత్తమాడఁగన్ —ఆ. 3.

శా. నీకే వచ్చు సువాలయుక్ ధవళ మింతీ యుల్లో నేరేల్పు గా
రీకళ్యాణము లంచు నింటికడ నేకీతి న్విజృంభింతు వే
వాకీ విచ్చుట యంచు సుద్దబుసతు ల్వాక్యోపవాక్యంబులన్
గాకై ముద్దలపట్టుసుం దొడఁగి రాకల్యాణవేళస్థలిన్.—ఆ. ౪

శా. ఆఁడుంగాన్పు గంటకన్న సతి గొడ్రాలౌటయే మేలు నా
తోఁడు ల్వెంపిఁ గూఁతు రేమి సతమా యీవియ్యము ల్పొందలిన్
గాఁడంబల్కినఁ దాళఁగావలెఁ గా కాఁగానితిట్టాడికల్
నేఁ డీతంత్రియుఁ దల్లివంగడము కానీ సంచునో నాయెఁగా.—ఆ. ౫.

## కామేశ్వరకవి.

ఇతఁడు సత్యభామాసాంత్వన మను నాలుగాశ్వాసముల శృంగారప్రబంధము రచియించి, మధురనాయకుఁడైన ముద్దలగరనృపాలున కంకితముచేసెను. ఈమధుర శ్రీకృష్ణుని జన్మస్థలమయిన మధురాపురము గాక పాండ్యమండలమునకు రాజధానియైన దక్షిణమధుర యని ట్రిక్రిందిపద్యమువలనఁ దెలిసికొనవచ్చును—

క. లక్షణలక్షితకమలా । వీక్షణపుంఖానుపుంఖవిభవోన్నేషా
నుక్షణతతవిశ్రుతియై । దక్షిణమధురాపురంబు దనరు ధరిత్రిన్

కృష్ణదేవరాయని యనంతరముఁ దెలుఁగునాయకులు పాండ్యమండలమును చిరకాలము పాలించిరి. ఈకవి యాకాలమునందు మధురాపురమును బాలించుచున్న ముద్దళగరరాజు సభలోఁ గూరుచుండి తన్నుఁగూర్చి యిట్లుపలికిన ట్రిపద్యములలోఁ జెప్పినాఁడు—

శా. ఆరీతిన్ సభ ముద్దుళగ్గధరాధ్యక్షుండు కొల్వుండి తా
హేరాళంబుగ నయ్యెడ న్నడుచుసాహిత్యప్రసంగంబు గం
భీరప్రౌఢిమ వించు నన్బిలిచి నెమ్మిం బల్కె వీణాకన
ద్గౌరీపాణిసువర్ణకంకణరుణత్కారానుకారోక్తులన్.

చ. అనువుగ రుక్మిణీపరిణయంబును మున్ హావణించి యార్యులౌ
ననఁ దనరించినావు మఱి నప్రతిమంబుగ నవ్యకావ్య మిం

డు; కౌండిన్యగోత్రుఁడు; బయ్యనామాత్యుని ప్రపౌత్రుఁడు; తిమ్మయార్యుని పౌత్రుఁడు; గంగనామాత్యుని పుత్రుఁడు. ఈతనికి లచ్చమాంబ తల్లి; జగ్గన్న, సింగన్న, నరసన్న, పితృవ్యులు; వీరమ్మ పాపమ్మ, మేనత్తలు; సింగన, జగ్గన, సూరన, తమ్ములు; గౌరీభట్ల రామయామాత్యుని కూఁతురైన బుచ్చమ్మ భార్య. ఈవిషయములను రుక్మిణీపరిణయములోని యీక్రిందిపద్యము తెలుపుడు చేయుచున్నది—

సీ. గురుతరకౌండిన్యగోత్రవిఖ్యాతుండు బయ్యనామాత్యుఁ డేతత్ప్రపితామ
హుండు నిరతాన్నదానవర్ణితయశస్సాంద్రుండు తిమ్మనసచివుఁ డేధీరుతండ్రి
ఘనులు జగ్గనయు సింగనమంత్రియును నరసన్నయు నేమంత్రి జనకసోదరు
లలరఁ దిమ్మకవి సింగన్న జగ్గనయును సూరన యేధన్యునుతవరేణ్యు
లానరవీరమ్మ పాప మేఘునకు సహజ లతిపతివ్రత లక్ష్మి యేచతురురాణి
యట్టి శ్రీకూచిమంచివంశాబ్ధిచంద్రుఁ డమరు గంగనామాత్యుఁ డలరుఁ దలఁతు.

ఈమధ్యను ముద్రింపఁబడిన రుక్మిణీపరిణయములో నీపద్యములోని నాలవపాదమున సింగన్న యనుటకు మాఱుగా రాజన్న యని యున్నది కాని యది యచ్చుతప్పని తలంచెదను. తిమ్మకవికి సింగన్నయు జగ్గనయు సూరనయు నే కాని రాజన్న యనుతమ్ముఁడు లేనట్టులేఁడు రచియించినపుస్తకము లన్నిటివలనను దెలియవచ్చుచున్నది. అందు సింహాచలమాహాత్మ్యములోఁ గవి తనవంశవర్ణనము చేయుచుఁ బెద్దతమ్ముఁడగు సింగన్నను గూర్చి చెప్పిన పద్యములనిం దుదాహరించుచున్నాను—

క. నాతమ్ములు సింగనయును । ఖ్యాతయశుఁడు జగ్గయును ఘ తాసుగుణ
త్రాణాంకుఁడు సూరనయును । ధీశాంసమూహము లరుచు వెలసిరి సిరులన్.

సీ. వక్రించుచందంబు వదలక మాధవ నలరెను సుమంత్రి నపహసించి
సాయలం గూడి యుశనుని బుధేంద్రుని గన నోడు నచలప్రసంగవృత్తి మించి
శ్రుతిదూరుఁడై చరించుచు రెండునాలుకల్ గలిగి యుండెడిభోగికులముఁ దెగడి
భంగంబు నొందిన యేపట్టున నడలెడు రత్నాధివాసుఁ దిరస్కరించి
ప్రజ్ఞచే గౌరవమున వాక్పాటవమున । మాన గాంభీర్యమున జనుల్ పొగడఁ దనరెఁ
గూచిమంచ్యన్వయాంభోధికుముదహితుఁడు । సుప్రసిద్ధుఁడు గంగయసింగమంత్రి.

కవియొక్క జన్మసంవత్సర మేదో తెలియదుగాని యితఁడు రచియించినగ్రంథములలో నెల్లను మొదటి దగు రుక్మిణీపరిణయము

శా. ఆరయ శాలివాహనశకాబ్దము లద్రిగుణాంగచంద్రులం
జేరఁగ మన్మథాబ్దమునఁ బ్రేమఁ బ్రబంధ మొనర్చి మీకిటుల్

రాజశేఖరవిలాసము.

శా. ఏరాభూవర మాకుఁ గాంచనతురంగేభాంబరాందోళికా
భూరిస్యందనమందిరోపవనసద్భూషామణిశ్రేణులన్
జేరన్ నందగుపల్లెలుం బహువులన్ లెక్కింప కర్థంబులన్
ఈరా కోరిక తీఱ మీఱ కిఁక నీ వెంతేనియన్ ధీగతన్.—ఆ. ౧

ఉ. అయ్యెడఁ జెల్లఁబూంబవిభునానతి గైకొని వాఁడిచూపులా
య్యుయ్యనమీఱ లేనగవు లొప్పఁగఁ జెక్కులఁ బాఱ దీపమైఁ
బయ్యెదజాఱ ముద్దుమొగబుల్కలు చెల్వలుగార నవ్విటుం
జయ్యనఁ జేరి మ్రొక్కి నెఱజాణకు జెల్లె నెఱింగి రంగుగన్.—ఆ. ౩.

సింహశైల మాహాత్మ్యము.

మ. వలపుంగొజ్జఁగనీటిశీతలహరీవాఃబిందువుల్ చిమ్ముచున్
గలయం గప్పురపుందుమారము మెయిన్ గాటంబుగాఁ గప్పుచున్
బలవద్దర్పకబాణపంక్తు లక్రియన్ బైపైఁ బయిం గుప్పుచున్
జెలఁగెన్ నందనసమీరణంబు ద్విజశ్రేష్ఠాగ్రభాగంబునన్.—ఆ. ౨.

ఉ. అక్కట! దైత్యనాయకుఁ డహర్నిశముం దయయాత్మ నెంతయున్
మక్కువమీఱ నిన్నుఁ దమమాట వలం బక తప్పవత్తురే
బెక్కుఁదెఱంగులం గడఁగి వేరొక్కనిఁ జూచెదు చిన్నవాఁడ వీ
వెక్కడ? తత్త్వ మెక్కడ? సహింపఁడు సుమ్ము నిశాచరార్భకా.—ఆ. ౩.

నీలాసుందరీ పరిణయము.

చ. మిసమిసఁగడాని గప్పుమేడల సోరణగండ్లవెంట రే
ల్చలియొకింతకొమ్మ తెలియ నెక్కఁగఁ జూచి మెఱుంగుబోండ్లు ని
చ్చలు పికిళ్లఁబట్టి యవి జాతివిహంగమగోళు పక్కలం
చును నెవళిచ్చి చేవదరి మాడుచు నబ్బురపోదు రందులన్.—ఆ. ౧.

ఉ. కన్నులవింటివాఁడ తిగకన్నులదేవరతోడఁబోరి ముం
బన్నము నొంది మేఁనొలఁగుపట్టున నెక్కడ డాఁగిపోయె నీ
వన్నెతికంబు నేఁడు కొఱమాలినకోయిలవిల్కమూఁకలన్
బన్నగఁ గూర్చి చేకొయుల బాములఁ బెట్టెదు పోటుబంటవై.—ఆ. ౩.

అచ్చతెలుఁగు రామాయణము.

ఉ. కాయము మేటితప్పు కొను కాయను నిద్దపుఁబూఁతమాపిమో
కాయమ్ముఁ బంజరంపుఁజిలుకాయను నబ్రపుసోయగంపుఁబ్రో

కాయకుఁ బల్కవేమి యలుకాయకుఁ బంతము తీఱెనో టుకై
కాయము నేర యట్లు దుముకాయకుఁ మాయఁగఁ గోరకాయమున్ — ఆయోధ్యా.

చ. జగములఁ గల్గి యై పురమిజవ్వనిగాఁ దలిరక్టై రూపయి
మ్మగుదలమిన్నఁ దెచ్చితివి మోస మెఱుంగక నీకు నెవ్వరుం
దగ దిదితాఱుదుఁ దెల్పఁ గలవంటలు గల్గవెఁజేసి యుక్తికిన్
దగపడె నిరకక్తైన విడనాడక రాముప్రాప్తుఁ జేసుమీ — సుందర.

లక్షణసారసంగ్రహము.

చ. కరములు దోయిలించి కుతుకంబున నిచ్చలుఁ బ్రస్తుతింతు భా
స్వరగుణవంతునిన్ సకలసత్కవిజాలవశీవసంతునిన్
జిరకరుణారసాంతుని విశిష్టజనావనతాపశాంతునిన్
సురతరుమంజరీనిభయశోవిహారదంతుని నేకదంతునిన్ — ఆ. ౧.

మ. ఘనకారుణ్యకటాక్ష రాక్షసచమూగంధేభహర్యక్ష స
జ్జనసంరక్షణదీక్ష పాలితసరోజాతాక్ష శక్రాంబుజా
సనముఖ్యామరపక్ష దక్షసవనాంచల్లోక్రీధతాత్రాక్ష యా
చనకప్రాంగణకల్పవృక్ష రిపుశిక్షాదక్ష మోక్షప్రదా. — ఆ. ౨

రసికజనమనోభిరామము.

మ. తరుమూలంబులపొంతఁ బొంచి సచివోత్తంసంబు వీక్షించె భా
స్వరకార్తస్వరవిగ్రహన్ సమదచంచచ్చంచరీకాలకన్
శరదిందుప్రతిమాననచారువదనన్ జక్రస్తని న్విస్ఫుర
త్సరసీజాతదళాయతాక్షి నొకకాంతాలోకచూడామణిన్. — ఆ. ౨.

మ: పవనాదిక్రియల వృథాంధులను మెచ్చం జేసి ధన్యాత్ములై
నవిశేషజ్ఞుల కబ్బఁగాక యొకటా నా కేటికిం గల్గు ని
ర్భువనాతీతవిలాసవిభ్రమకళాభూతప్రభాచన్మరు
ద్ధవళాక్షీమధురాధరాధరసుధాధారాసరిద్ధోరణుల్. — ఆ ౫.

సర్పపుర మాహాత్మ్యము.

మ. సరసీరత్నలసీరబిందుకణముల్ సమ్యగ్గతింబూని వి
స్ఫురదారామలతాంతసారభరజరీభంజంబుఁ గైకొంచు ని
ర్భరమందానిలశాబకప్రకరముల్ పల్మాఱు సకోకనలోఁ
దిరుగుం బాంధజనవ్రజశ్రమహరక్షోద్వృత్తిం బ్రకాశించుచున్, — ఆ. ౨.

## కోడూరి వేంకటాచలకవి.

---

ఈకవి స్కాందపురాణములోని శివరహస్యఖండమును తెనిఁగించెను. ఈతనికి బాలసరస్వతి యనుబిరుదాంకము గలదు. ఈతఁ డాఱువేలనియోగిబ్రాహ్మణుఁడు; ఆపస్తంబసూత్రుఁడు; కాశ్యపసగోత్రుఁడు; ఎల్లనామాత్యపౌత్రుఁడు; శంకరామాత్యపుత్రుఁడు. ఈశివరహస్యఖండము శ్రీసురపుర ముమ్మడివాగల్పప్రభుని కంకితము చేయఁబడినది. ఈతఁడు బళ్ళారిప్రాంతములయందుండిన లింగబలిజప్రభువని తోఁచుచున్నది. ఈకృతిపతియొక్క పూర్వులలో నొకనిని వర్ణించుచు

క. ధరణీస్థలి నాపరశివ । చరణోద్భవకులమునందు సకలాస్త్రకళా
భరణుఁడు వీరవ్రతాలుఁడు । వరలింగకగోత్రుఁ డగుచు పరిఢవిల్లెగడున్.

అని కవి యతనిని శివపాదోద్భవకులజునిఁగాఁ జెప్పినందున నితఁడు శైవశూద్ర వర్ణుఁడని చెప్పవచ్చును. కృతిపతియొక్క పితామహుని మాతామహుఁడైన చిక్కరాజు నామాంతరముగల ముమ్మడివాగల్పప్రభువు నిక్కిరించినపద్యములలో మధురాపురాధీశ్వరుని జయించినట్టును శ్రీవేంకటపతిరాయలకాలములో నుండినట్టును కవి వర్ణించియున్నాఁడు—

మ. ప్రకటారాతినిశాటకాగ్రభుజప్రావీణ్యమింపార వా
రక యొంటే మధురాపతీశ్వరుని దర్పం బెల్ల వారించి భూ
రక్షాణోద్ధతిచేత వేంకటపతిశ్రీరాయసన్మాన్యుఁడై
చిక్కరాజాఖ్యఁ దనర్చె భానురజయశ్రీధుర్యుఁడై వేమఱున్

క. అనుఁడు నాచిక్కనృపతి ధ । రామండలిఁ గీర్తిఁ గాంచె రాజన్యకరో
ద్దామబలావార్యజయ । స్తోమము హైశ్వర్యధుర్యశీలాన్వితుఁడై.

సీ. ఏధన్యుని స్తవబోధాంతరంగంబు రంగంబు పార్వతీరమణిపతికి
నేవరేణ్యుని కరాన్వితచంద్రహాసంబు హాసంబుఁ జేయు వజ్రాయుధంబు
నేరసజ్ఞుని కీర్తి శారదామోదంబు మోదంబు హరిదంతములకుఁ గూర్చు
నేసుధీపతి భాషాభాషాసారంబు సారంబు బుధజనశ్రవణములకు
నతఁడు చెలువొందు చాటుకావ్యధైర్య
సహితుఁ డవిహార్యశౌర్యమాంసలభుజుండు
[illegible]గాంభీర్యసౌందర్యమాననీయు
సుప్రభావుఁడు ముమ్మడివాగల్పప్రభుఁడు.

రాజవిజయమును వ్రాసికొనియున్నాఁడు. ౧౫౨౦ వ సంవత్సరప్రాంతమునందుఁ గృష్ణదేవరాయలకాలములో నుండిన ధూర్జటికవి మనుమనికొడుకగు లింగకవి ౧౬౩౦వ సంవత్సరప్రాంతమునం దక్కరాజు వేంకటపతికాలములో నన్నఁగా నిన్నూఱుసంవత్సరములకుఁ దరువాత నుండుట పొసఁగనేరదు. కాఁబట్టి కుమారధూర్జటికి ధూర్జటి సరిగా తాతగాక తాతవరుసవాఁ డయియుండవచ్చును. అందుచేతనే కాఁబోలుఁ గుమారధూర్జటియే యొకచోట ధూర్జటిని దనపెదతాతనుగాఁ జెప్పుకొన్నాఁడు. ఈలింగకవియుఁ దనతండ్రిని ధూర్జటి మనుమనిగాఁ జెప్పక 'ధూర్జటివంశపాథోధిచంద్ర' యని తద్వంశజునిగా మాత్రము చెప్పినాఁడు. కుమారధూర్జటి చినవేంకటాద్రీశ్వరుని యాజ్ఞాప్రకారముగాఁ దాను కృష్ణరాజవిజయము చేసితినని చెప్పుకొన్న చినవేంకటాద్రి నరపతి కృష్ణరాజవిజయకృతిపతి యగు కోదండరామరాజుయొక్క రెండవకుమారుఁ డగుచినవేంకటాద్రియైనచో నీకాలనిర్ణయము మించుమించుగా సరిపోవును. రత్నావళీపరిణయకర్తయగు వేంకటపతికవియొక్కయు ప్రౌఢకవియు హృద్యముగా నున్నవి. కవిత్వరీతిని జూపుటకయి కొన్నిపద్యము లిందుక్రిందఁ బొందుపఱుపఁ బడుచున్నవి.

మ. మెఱుఁగుంబోఁడులు వీటిసౌధచయములై మిన్నేటిబంగారుతా
మరపువ్వుల్ గ్రహియింపఁబోవ మదశుంభద్భృంగశ్రేణి త
త్తరుణీవక్త్రవితానముం గనియు భీతస్వాంతలై కాంతలం
తరయప్రౌఢిఁ గవాటముల్ మూయుదు రుద్యన్మృగాక్షీభావంబునన్ — ఆ. ౧

ఉ. ధన్యుఁడ వీవు సూనుని ముదమ్మునఁ బల్కి సమస్తదేవమా
న్యుఁడ దత్సుతుం డైనమున్ రంజిలఁగా వసుభూమి యంత సా
ధ్వ్యసమేతయై వనిజజాతుఁడు దాను సమస్తభోగస
మ్మాన్యము నైజమందిరమునందగ జని చేరెఁ గూరిమిన్. — ఆ. ౨.

చ. ఘనతరలక్షణప్రతిభ గాంచినరాజసటంచుఁ బద్మిని
జనములఁ గుందఁ జేసి యనిశంబు ద్విజప్రతతిం గలంపఁగాఁ
దనరు మహాప్రతాపమహితస్థితిఁ గాంచుచు వచ్చునట్టి న
య్యిక కమండలాగ్రహారి నెంతయు వెన్నెలనే తొలంగవే. — ఆ. ౩.

మ. చెలి [illegible] నాఁ [illegible] నేమి [illegible]
లలన [illegible]
స్థలిఁబోవన్ గ్రహియించె రక్కసుఁడు దోస్సారంబు మించంగ బె
బ్బులిచేఁ జిక్కుకురంగుల ట్లతివ లింపుల్ భీతిల్లఁగన్ — ఆ. ౫.

గీ. ఘనతసుజ్ఞాననిధి కట్టఘునకును ముఖ్య । చెలఁగఁ గన్నడభాషను జెప్పినట్టి
శాస్త్రమంతయు నేను నిజముగఁ బొగడఁ । జెనఁగుభాషనొనర్పంగఁ దివురుఁడీరు.

ఈపుస్తకమునుబట్టి యీకవుల కాలమును నిర్ణయించుటకుమాత్ర మేకాక తెనాలిరామకృష్ణుని కాలమును కనుఁగొనుటకు సహాయము కొంతయాధారముగా నవచ్చుచున్నది.

రట్టమతమును దాఁగిరచిన యీకవుల యింటిపేరు అయ్యలరాజువారు. వీరిలో నొకఁడు పినతిక్కయామాత్యపుత్రుఁ డయిన యయ్యలకవి; రెండవయతఁడు నాగయామాత్యపుత్రుఁ డయిన భాస్కరకవి. ఈకవుల కిద్దరికి నెట్టిబంధుత్వ మున్నదో తెలియరాదుగాని వీ రన్నదమ్ములబిడ్డ లని తోఁచుచున్నది. వీరిపూర్వులలో నొకఁడైన తిప్పనార్యుఁ డొంటిమిట్ట రఘువీరశతక నిర్మాణకర్తయుఁ డయి రాయల యాస్థానకవిగా నుండెను; అతని ముమ్మనుమఁ డయిన రామభద్రకవి రామాభ్యుదయమును రచియించెను. ఈకవులకవిత్వము నిర్దుష్ట మయినదికాదు. ఈపుస్తకముగాక కామందకముకూడఁ గృతిపతి కృతిఁ గాంచెనఁట. కవనరీతిని దెలుపుటకయి రట్టమతమునుండి కొన్నిపద్యముల నిం దుదాహరించుచున్నాను—

ఉ. పూవులు నక్షతంబులును బొందుగ దోయిటఁ దాల్చి వానకై
భావములోన మానవుఁడు ప్రశ్న యొనర్పఁగఁ బక్షి యర్యోధన్
వాపి చేసెఁ గాఁ బలుక వారితవృష్టియుఁ గల్గునం డ్రు గో
త్రావలయంబునందుఁ గవిరాజి నుతింపఁగ వేంకటాధిపా.— ఆ. ౧.

ఉ. పాలెడు బండి మోఁతగలి బందులు చెల్వుగ రొప్పురీతి వే
సారక గార్దభం బలుచు జాడను ఘంటలనాదు కైవడిన్
వారక తోముఖుండలరవంబుగతిన్ స్తనితంబు పర్విన
ధారుణి వాన లేదనియె ధన్యుఁడు రట్టఁడు ప్రాజ్ఞు లెన్నఁగన్.— ఆ. ౨.

చ. అమరగురుండు లగ్నమునయందు వసింపఁగ విస్తుటల్ చతు
ర్థమున మెలంగఁ బైరు తతితప్పక యుండుఁ సప్తమంబునం
దమరఁగ వేగ నాపయిరు లాయతపెట్టుట మంచి దాలయున్
విమలగుణాఢ్య తిమ్మపృథివీపతి వేంకటరాజశేఖరా.— ఆ. ౩.

చ. రవితనయుండు రోహిణికిరంబున నుండిన చైత్రకంబునన్
దవనము పెచ్చు మర్త్యులకుఁ దద్దయు నబ్బెసఁగుం దెవుళ్ళ సం
భవిలును గాలమీనదిని బంటలు రాజిలు నన్యభూములన్
ధ్రువముగ వాన లేదనియెఁ బ్రోదతనంబున రట్టఁ డిమ్మహిన్.— ఆ. ౪.

ఇందు వేశ్యవాటికలో అంకని పలికినవారి నందఱినిబట్టి యముఁడు దండించునని చెప్పఁబడినది—

ఉ. పంకజపత్రనేత్ర విను పల్లెలలోపల వేశ్యవాటిలో
నంకని యెవ్వఁ డేఁబలుకు రంగుగ వానినిబట్టి మీఁదని
శ్శంకను సౌరిదూత లురుచంద్రకతారకతీవ్రశూలబా
ణాంకవిశాలతోమరమహత్తరహేతులఁ ద్రుంతు రెంతయున్.

ఇఁక జగత్తున దుర్నీతి యింతకంటెను బయికిఁబోవుట సాధ్యమగునా? ఈపుస్తకమునందు దుర్నీతి పాకము కడముట్టినదనియే చెప్పవచ్చును. భక్తులమహిమలను జూపెడి యిటువంటిపుస్తకములే లోకమున కనంతమయిన చెఱుపును గలిగించుచున్నవి. ఈ స్థలపురాణమునం దీశ్వరుఁడు బోగముదానిచంటిలోనే ప్రత్యక్షమయినట్టు చెప్పఁబడినది.

ఈపేరయకవి భారద్వాజసగోత్రుఁడు; కొండనకును బాపసాంబకును పుత్రుఁడు. అక్కడక్కడ వ్యాకరణదుష్టములైన ప్రయోగము లనేకములు కానఁబడుచున్నను మొత్తముమీఁద నీతని కవనచాతురి శ్లాఘ్యమైనదిగానే యున్నది. ఒడయనంబివిలాసమునుండి మఱి మూఁడుపద్యముల నిం దుదాహరించుచున్నాను—

ఉ. ఎక్కు మహేశుఁ డప్పురము నెక్కువమీఱినఘోరదృష్టిచే
నొక్కటిగాఁగఁ జూచుచు మహోజ్జ్వలరూఢిఁ బసిండికొండఁ దా
నెక్కుగఁ జెట్టి దేవరలహీనగుణుం డని సన్నుతింపఁగాఁ
దక్కరిదైత్యులం దునుము లెత్సుమయుంబున శంభుకన్నులన్. —ఆ. ౯.

చ. ప్రియుతనయామణీ! పడుచు ప్రీతిని జెప్పినదానయ్యనున్
నయముగ నాటపాటల ఘనంబుగ నేర్పినగాయకోత్తమున్
బ్రియముగ సత్కవిత్వమును జక్కఁగ నేర్పినసత్కవీంద్రునిన్
నయమునఁ బారితోషికమునం దనియించితి వ్యర్థ మయ్యెఁగా. —ఆ. ౪.

ఉ. కమ్మనిగోఘృతమ్ము తెలిగంటికి నచ్చిత మైనయన్నమున్
దిమ్మనము ప్రసాదములుఁ దేనెతొనల్ బహుశాకపాకముల్
కమ్మనిపిండివంటలును గాంచనవర్ణము గల్గుచుప్పు మో
దమ్ముగవారలుం గుడిచి తద్దయు సన్నుతిచేసి రందఱున్. —ఆ. ౬.

## మరింగంటి-సింగరాచార్యులు.

ఈకవి దశరథరాజనందనచరిత్ర యనెడు నిరోష్ఠ్యరామాయణమును రచియించెను. ఇతఁడు శ్రీవైష్ణవబ్రాహ్మణుఁడు; మౌద్గల్యగోత్రుఁడు; తిరువలాచార్యపౌత్రుఁడు; వేంకటాచార్యపుత్రుఁడు. ఈకవి తా నేకైకదినప్రబంధరచనాధురీణుఁడ ననియు, ఆంధ్రభాషా నిరోష్ఠ్యాదిపంశతిప్రబంధనిర్మాణుఁడ ననియు, వ్రాసికొనెను గాని యితఁడు రచియించిన యితరగ్రంథము లేవియు నిప్పుడు గానరావు. ఇతఁడు నూటయేఁబదిసంవత్సరములక్రిందటనుండిన ట్లితరులవారు చెప్పుచున్నారు. ఈకవి వాసస్థలము దేవరకొండసీమ. ఈతనికవిత్వము సలక్షణమై హృదయంగమముగానున్నది. దశరథరాజనందనచరిత్రములోని కొన్ని పద్యముల నిం దుదాహరించుచున్నాను—

చ. కర ఘటి తేల చిత్రగణికాచ్ఛట లేల హిరణ్యశాటికా
హారధనధాన్యరత్నఘటితాచ్ఛదలంక్రియ లేల సద్ధిశల్
స్థిరగతి నేలఁగాఁ దగినచే జని యేల యనేకచర్యలన్
సిరిగల చుట్టిసంగతిని చెంచిన యాగొడ లెస్స లెన్నటన్ —ఆ. ౧.

ఉ. అనఘనరత్నవిస్తరయుక్రియఁ జెంతిఁగాన దానికిన్
కనకకిరీటహారకటకంకణచిత్రికరత్నచేలచం
దనకటచేటికాగజతదంతిశతాంగహయాదికాంతలన్
నరిగినంతనే తనియఁ జాలఁడు నిచ్చ నదఁ గీర్తి కోర్చెఁగన్.—ఆ. ౨.

చ. అని తృణశీలగాఁ దలఁచునాఁడె తదాస్యధరించి తాను కా
తనయుఁ శాసనాగ్రణి సదాగతి నిక్కెరిణాచ్ఛశిఖ్యన
ఘన ఘుటికయుల్లఁగాఁ గదలి దండకకాననధాత్రి చేరెఁగాఁ
జని ఖరహంతఁగాంచి దశకంఠహృసహ్య రసాతిశాలియై.—ఆ. ౩.

మ. అగజాజాని యనేకకంధరులచే నర్చించి జిహ్వస్థలిన్
దిగధీశాదితినందనచ్ఛటల నర్థిం గెల్చి శంకించకే
తెగి కైలాసగిరిం దృణాకృతిగ నెత్తెం గాన నీతం డహో
జగదారాధ్యత హెచ్చునేఁడె సనాచారక్రియం జెందినన్.—ఆ. ౪.

మ. గద కేలన్ ధరియించి చండతరగర్జాతాట్టహాసక్రియన్
చదలంటం జరణాగ్రఘట్టనల నాశల్ దలచిల్లంగ దీ
క్షదశన్ దీర్ఘదృగంచలాగ్నికణసంక్రాంతిం జ్వలించంగ నా
శ్రితదశాలిం గని కీశసేన యధికార్తిన్ డాఁగె నాయాయెడన్.—ఆ. ౫.

చ. కదలిరి పాంథకోత్తములు గాయకులుం గవులు న్మహాకవుల్
మెదలిరి సత్ప్రియాణమతి మిశ్రితమిశ్రితతుల్ నిజాశ్రితుల్
పొదలిరి వాంఛితాగ్రపరిపూర్ణసువర్ణసువర్ణసంతతుల్
తదనుమతిం బురంబులకుఁ దత్పరదత్పరతత్పరాగతిన్.—ఆ. ౩.

వ అలసితి రమ్మలార కుసుమాపచయం బొనరించి దండ మీ
యలయిక లేనిదంతు నని యంబురుహాకరలక్ష్మి పంపునె
చ్చెలులకుఁ జెల్వలం దరలిచెన్ జలజోత్పలపత్రవాసనా
లలితమదాళికలకలంబుల శీతలవాతపోతముల్.—ఆ. ౪.

## అవుసూరి_కిచ్చయ్య.

ఈకవి కాళిదాసప్రణీతమయినరఘువంశమహాకావ్యమును పదియాశ్వాసముల గ్రంథముగా రచియించెను. కిచ్చయ్య నియోగిబ్రాహ్మణుఁడు; గురవయామాత్యుని పుత్రుఁడు; హరితసగోత్రుఁడు; చెన్నకృష్ణశాస్త్రిశిష్యుఁడు. ఇతఁడు సుమారునూట యేఁబదిసంవత్సరములక్రిందట నుండినట్టు తెలియవచ్చుచున్నది. ఆంధ్రరఘువంశకావ్యము సంస్కృతకావ్యమంత మనోహరము గాలేకపోయినను మొత్తముమీఁద రసవంతముగానే యున్నది. కవిత్వశైలి తెలియుటకయి రఘువంశమునుండి రెండుమూడుపద్యముల నిందు పొందుపరచుచున్నాము—

ఉ. ఉన్నతమర్త్యలభ్యఫల మొందెదనన్మతి నూర్ధ్వబాహుఁడై
యున్నసగర్వఖర్వమనుజోత్తముకైవడి మందబుద్ధినై
కొన్నకవీంద్రుఁడు సాధుకవికుంజరకీర్తి వహించ నెంచినన్
సన్నుతిచే నుఁబోవుదురొకో సత్కవులైనసమస్తభూజనుల్.—ఆ. ౧.

చ. పొలఁతిరో! విన్ము ముత్తెములపెంబొగలఁబోలెను బావవారిబిం
దులఁ బరపంధిధాత్రిపవమానస్తనపాళిని బ్రస్తరించునీ
కలితమహాజ్ఞఁ డైనమహికాంతునిచేత సమర్పితంబులై
యలరెఁ గృహీతసూత్రకములై తగుమౌక్తికతారహారముల్.—ఆ. ౮.

మ. తనపై విశ్వసనంబు పంక్తిముఖధూర్తత్వంబున న్మాన్పఁ జెం
దరియానూజను లిగ్యోదన్ నిజచరిత్రంబందు విశ్వాస మొం
దినమీయాజ్ఞఁ బరిగ్రహింతుఁ దనయాస్తిం గాంచి శోభిల్లు న
జ్జనకక్ష్మావిభుకూర్మిపుత్రుఁ డని కౌసల్యాతనూజుం దగన్.—ఆ. ౧౦.

చిన గ్రంథములలో నేకాక యిరువదియేండ్లు వచ్చినతరువాత రచియించిన యుత్తర హరిశ్చంద్రకథలో సహితము లక్షణవిరుద్ధము లయినప్రయోగము లనేకములు కానఁబడుచున్నవి. ఈతని గ్రంథములలోని రెండేసిపద్యము లిం దుదాహరింపఁబడుచున్నవి.

### మదనమోహినీవిలాసము.

ఉ. అక్కట మానవస్త్రీఁ దమరాధిపులోఁ బలుకంగ నూరకే
గ్రుక్కవ నుండలేక ప్రతికూలుఁడనై పరుషంబువల్కి నే
నిక్కడి కేలవచ్చితి సహింపఁగరాని వియోగవహ్ని చేఁ
బొక్కఁగనేల దేవపటుపుంగవు లింతకు నవ్వకుందురే.

ఉ. కమ్మనివింటిబోయ యొడికంబుగ సంజమెఱుంగుటగ్గి చే
బమ్ముక కోకదంపతులపై వడిఁ బుష్పడిమందు కాల్వఁగాఁ
వమ్మికుపాకినాళమున దారున వెల్వడుచుక్కగుండ్లునా
దొమ్మిగఁ జమ్మరేఁగ నలుగుమ్మెద లెల్లపరోపరంబులన్.

### సూర్యైతైనయాపరణము

ఉ. ఒప్పెరు లేనిరూపమహిమోన్నతి రూపసికే తగుంగదా
యచ్చన నొత్తినల్లు నెఱ నుజ్ఝీక్షిఱుంపఁగ నీకి చెల్లుఁగా
కిప్పెలువన్ వరింపఁగలఁడే యొకఁ డెందును నన్నుఁగన్న యా
పచ్చనిశాటివాఁడె నగుఁ బంకజలోచనఁ బెండ్లియాడఁగన్ — ఆ. ౧.

సీ. హరి యిలధర్మసూతిపుత్రనప్పటి నుండెను వింటిరే రమా
వరుఁ డిటువచ్చునో యనుచు వాకిక చూచితి మిన్నినాళ్ళు నేఁ
డరుదుగ నొక్క మాట విననయ్యె ముకుందుఁడు వేఁటవచ్చెనని
గీవరసూనుతోడ నని సత్యము లేక నిదియున్ వృషోక్తియో. — ఆ ౫.

### ఉత్తరహరిశ్చంద్రకథ.

చ. జలరుహబాంధవాన్వయవిశాధవ! యోవరనాథ! నేఁడుగా
ఫలితము లయ్యె మాక్రతుజపవ్రతహోమతపఃప్రభావముల్
కలఁగి మహాపద ల్గడచి కాంతియు మీరును బుత్రరత్నమున్
వలనుగ సర్వరాజ్యవిభవంబు వహింపఁగఁ జూడఁగాంచుటన్.

మ. సకియా! యేను త్రిశంకుసూనుఁడ హరిశ్చంద్రుండు నా పేరు పా
యక సైన్యావళితోడ ఘోరమృగయావ్యాసక్తచిత్తుండనై
ప్రకటారణ్యగిరీంద్రసానువులు చేరన్వచ్చి వర్తించుచో
నొక్కక్రోధం బలయించి చిక్కకరుదే నొక్కండఁ దీవ్రంబుగన్.

ఉ. ఇంతట యోగిపూరుషుఁడు హెచ్చుఁడు తగ్గుఁడు సంతతంబు నే
కాంతము నన్వసించు దనయందుఁ బరాత్ము జూచుచుండు వి
భ్రాంతులు దన్నుఁ దిట్టిన గ్రమ్మఱ వానిని దాను దిట్టఁడీ
శాంతుఁడు రాజయోగి ఘనసద్గురుఁ డంచు వచింపఁగాఁ దగున్.—అ. ౩.

చ. అడవికి వేఁటఁబోయి విపులాద్భుతఘోరమృగాళి నచ్చటన్
బాదగని భీతి నొందితివొ భూతము సోఁకెనొ లేక త్రాళ్ళపై
వడిచెడజారి త్రొక్కితివొ వాగులలోఁబడి లేచివచ్చితో
కొడుక నిజంబుఁ జెప్పు మిఁక గొబ్బున నొక్కచికిత్స చేసెదన్.—అ. ౪.

ఉ. ఆకురవంజి యిట్లనియె నాతఁడు తమ్ముని పిల్వవచ్చినా
రాఁగొనినాఁడు బిడ్డఁ డిపు డమ్మల నక్కల నేడనైన నే
బోఁకఁగఁజేసి వారలకు బోధ నిజంబుగఁ జెప్పుచుండినన్
నాకడు పెల్ల నిండు నని నవ్వుచుఁ బల్కుచు మూల్గి యిట్లనెన్.—అ. ౫.

రాజయోగసారము.

ద్విపద. కాయ మస్థిరమని కానంగలేక
పాయక సంసారబద్ధులై మమత
వదలక కామార్థవాంఛితు లగుచు
మదమత్తు లగుచు దుర్మార్గత నొంది
మదిలోన నబ్బి కామక్రోధలోభ
మదమోహమత్సరాద్యాటికిఁ జెంచి
సంపద గలిగిన సామర్థ్య మనుచు
సొంపుమీఱినతుచ్ఛసుఖ మిచ్చగించు
కామాంధులై తమగతి గానలేక
భామలవలలోనఁ బడి లేవలేక
తలఁగనియీషణత్రయవార్ధిలోను
మతిమతి మునుఁగుచు మమత కట్టి ప
నాలుబిడ్డలకని యర్థంబుఁ గూర్చి
కాలంబు మూఁకకే గడపుచునుండి
యంతకాలము వచ్చినప్పుడు యమునిఁ
జింతఁజేయుచు హింసచేఁ గందికుంది
కష్టంబులోఁ బడి కొన్నినాళ్లుండి

సచ్చరితుల్ సురారు లతిసాహసు లాహవకోవిదుల్ కడుం
గుచ్చితు లస్త్రశస్త్రముల గోప్య మెఱింగినటి-టు రెప్పుడున్—అ. ౪.

ఉ. ఎవరిం దన్ను నెఱుంగలేక మదిలో నెవ్వాఁడు నీ న్నిట్లు పె
ట్టిమఁడై నాసయు నీమలుం దులిమె కాతిర్యంబున న్నున్న నేఁ
డెదరంజేసినదేవదైత్యవరులం జింతింపఁడో చూడు మా
కదఃస్థస్థలిఁ గూల్తు వానిఁ దలియుండాఁ బల్కె వేసోదరీ—అ. ౫.

మ. శరసంధాన మొనర్చు ప్రౌఢిమయు లక్ష్యం బూహ గావించు నే
ర్పుగుబాహాబలవిక్రమంబు సమరోద్యోగంబు సవ్యాపస
వ్యరిపక్షీణమహాస్త్రపాతములు రౌద్రాకారముం గన్న నా
పౌరుషం బో వెలపొందు నీకుఁ దయినం బుత్రా నిజం బింతయున్.—అ. ౬.

ఈవిచిత్రరామాయణము గోపీనాథవిరచితాంధ్రవచనకావ్యము ననుసరించి యీకవిచేఁ బద్యరూపమునఁ జేయఁబడెను. ఈవచనకావ్యము ననుసరించియే యిటీవల గోదావరీమండలస్థ వెలగతూరుగ్రామనివాసియు నాపస్తంబసూత్రుఁడును శ్రీవత్స గోత్రుఁడును సుమామహేశ్వర సూ పుత్రుఁడును నగు నరసింహదేవర వేంకటశాస్త్రియను వైదికకవియు నొకపద్యకావ్యమును రచియించియున్నాఁడు. ఈవర్తమానకవిచే రచియింపఁబడిన విచిత్రరామాయణమునందును వ్యాకరణదుష్టము లైనప్రయోగము లనేకములు కానఁబడుచున్నను మొత్తముమీఁద నీతనిగ్రంథము మొదటిగ్రంథముకంటె నధిక రసవంతము గానున్నది. ఇందలిపద్యములను గూడఁ గొన్నిటి నిం దుదాహరించుచున్నాను—

ఉ. రామ విరాజమానపురాణకిరీటమణిప్రభానుమ
స్తోమ సుపూజితాంఘ్రి రఘుపాదకతారకనామ నీరద
శ్యామ సురేంద్రవందితవిశాలపరాక్రమ కీర్తికామినీ
కామ కఠోరగాత్రిచరకాండఖండనభండనప్రియా —బాల.

ఉ. తెల్లనిమేనివానిఁ గడుతియ్యనిమాటలవానిఁ గప్పుడాల్
చల్లెడుగొంతువాని బలిచాలలతోలు బుజాలపైని తా
జిల్లఁగఁ జేయువాని పసచీరలనూనినవాని నెత్తిపైఁ
జల్లనివెల్లుఁ దాల్చినసామినిఁ జూచి యహీంద్రుఁ డెంతయున్.—అయో.

ఉ. ఓసి యభాగ్యురాల పడియుండక యింట నిటేలవచ్చినా
వే సకలంబుఁ బోయె నినుఁ బెంచిలియాడినపోటుమండి యే

